REG.No.M.2185 REG.No.N.45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

10313?

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర భాద్రపద బ॥ ౫ శనివారము **13—9—30** | సంచిక ౩౫

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను, కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లుకావలయును:—

౧. సికింద్రాబాదు, భువనగిరి, ౩. జనగామ, ౪. వరంగల్లు, ౫. మహబూబాబాదు ౬. ఖమ్మం, ౭. వికారాబాదు, మహబూబునగరు ౯. నిజామాబాదు, ౧౦. బెజవాడ. ౧౧ కరీంనగరము, ౧౨. నాందేడు, ౧౩. గుల్బర్గా, ౧౪. సూర్యాపేట, ౧౫. మిర్యాలగూడెం, ౧౬. దేవరకొండ, ౧౭. ఆసిఫాబాదు.

వివరములకై దిగువవారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
తూర్పుబజారు హైద్రాబాద్ దక్కన్.

సప్రూ జయకరు రాయబార వివరములు

గాంధీగారు సూచించిన షరతులు

కాంగ్రెసునాయకుల షరతుల గూర్చి ఇర్విన్ ప్రభువు పూర్వపు పాటనే పాడిరి.
రాజకీయ నిర్బంధితుల విడుచుటకు రాష్ట్రీయ ప్రభుత్వ దయాధర్మమనిరి.

కాంగ్రెసు వారికిని బ్రిటిష్ ప్రభుత్వమునకును ఏకీభావమునకాధారము
కల్పించుటయే లేదని కాంగ్రెసునాయకులు తెలుపుట

[గతసంచిక తరువాయి]

౫ ఏ. సత్యాగ్రహమును విరమించిన వెంటనే రాజకీయ ఖైదీలనందరిని విచారణలోనున్న వారినందరిని అనగా దౌర్జన్యమొనరించి నందులకును దౌర్జన్యమును ప్రోత్సాహపరచినందులకును శిక్షంపబడినవారిని తప్ప తక్కినవారినందరిని వదలివేయవలెను.

బి. ఉప్పు చట్టము ముద్రణాలయ చట్టము అదాయ చట్టము మున్నగు చట్టముల క్రింద కోరబడినవారు జప్తుపరచుకొనిన ప్రజల సొత్తుల నన్నిటిని మరల వారికిచ్చివేయవలెను

సి, శిక్షింపబడిన సత్యాగ్రహులవద్దనుండియు ముద్రణ చట్టము క్రిందను తీసికొనబడిన జామీను ధరావతుల మొత్తముల నన్నిటిని మరలవారికిచ్చివేయవలెను

డి, సత్యాగ్రహ సందర్భమున రాజీనామాల నిచ్చినట్టియు లేక పనిలోనుండితొలగింపబడినట్టియు గ్రామోద్యోగులలోను యితర యుద్యోగులలోను మరల నెవరైన పనులలో చేరగోరినయెడల వారి పనులను వారికియ్యవలెను

షరా. వెనుక అసహాయోద్యమమునందు రాజీనామాల నిచ్చినవారికిని డిస్మిసు చేయబడినవారికిని గూడ యీ డి షరతు వర్తించును

ఇ. రాజప్రతినిధి చేసిన ఆర్డినెన్సులన్నిటిని రద్దు పరచవలెను

ఈ లేఖను గైకొని జయకరు సప్రూగార్లు నైనిచెరసాలకు వెళ్లిరి. ఆచటవీరు ౨౭, ౨౮ తేదీలలో నెహ్రూ పండితులతో సంభాషించిరి వారు మహాత్మాజీ నోటుపై దీర్ఘముగ నాలోచించి అనవసర ఉత్తర ప్రత్యుత్తరములకన్న మహాత్మాజీని కలిసి మాటాడిన యే దేని నిశ్చయమునకు రావచ్చునని సూచించిరి దానిపై సప్రూజయకరుగార్లు రాజప్రతినిధిగారి అజ్ఞను బడసిరి నెహ్రూపండితులు సయ్యదుమహమ్మదు సాహెబు ఎరవాడజైలుకు కొనిరాబడిరి ఈలోపల సర్దారుపటేలు జైరాందాసు మున్నగు నాయకులు బొంబాయినందరెస్టు అయ్యి శిక్షింపబడుటచే వారినిగూడ ఎరవాడ చెరసాలయందే యుంచినందున కాంగ్రెసునాయకులందరును ఆగష్టు ౧౫వ తేదీన సమావేశమయి లేఖను వ్రాసియిచ్చిరి. అందు దిగువ సూచనలు గావింపబడెను

1 బ్రిటిషు సామ్రాజ్యములోనుండి భారతీయులు విడిపోవుటకు ఆ ప్రణాళికలో అవకాశముండవలెను

2 ఆ ప్రణాళికవల్ల భారతీయులకు స్వదేశ సంరక్షక సైన్యాధికారమును సంపూర్ణార్థిక స్వాతంత్ర్యమును ఉండవలెను నైద్రాయిగారికి గాంధిగారు వ్రాసిన లేఖలో చేర్కొనిన 11 షరతులును ఆ ప్రణాళికలో చెల్లింపబడవలెను.

3 బ్రిటిషువారికి యీ దేశములోగల ప్రత్యేకహక్కు సౌకర్యముల న్యాయాన్యాయములనుగూర్చియు ప్రజలవద్ద ప్రభుత్వమువారు చేసిన ఋణముల న్యాయాన్యాయములను గూర్చియు స్వరాజ్య ప్రభుత్వమువారికి అబద్ధమాలయుండదగిన బాధ్యతనుగూర్చియు విచారణచేయుట కొక నిష్పక్షపాత సంఘమును నియమించుటకు అధికారావకాశము ఆ రాజ్యాంగప్రణాళికలో నుండవలెను

షరా.—ప్రభుత్వాధికారమును భారతజాతీయ ప్రభుత్వమువారికి ఒప్పగించునప్పుడు బ్రిటిషువారితో పరస్పరముగా చెప్పికొనవలసిన సమాధానములగూర్చి నిర్ణయించుటకు భారతీయ ప్రతినిధిసభకు మాత్రమే అధికారము కలిగియుండవలెను.

శాసనోల్లంఘనము నిలిపివేయబడుటకు పూర్వము ఈ క్రింది విధులను గవర్నమెంటువారు నిర్వర్తింపవలెను 1హింసా కలితమైన దౌర్జన్యములుచేసి నందులకుగాని అందులకు పురికొల్పి నందులకుగాని శిక్షితులైనవారు తప్ప మిగిలిన సత్యాగ్రహఖైదీల నందరి విడుదల చేయవలెను.

2. ఉప్పుచట్టము ననుసరించిగాని ముద్రణాశాసనము ననుసరించిగాని రెవిన్యూచట్టము ననుసరించిగాని సర్కారువారు దఖలు పరచుకొనియుండిన స్థిరచరాస్తులన్నియు ముజరా యివ్వబడవలెను. 3. ముద్రణాశాసనము ననుసరించి నిందితులైన వారివద్ద వసూలుచేసిన జరిమానాలును ధరావతులును వాపసు చేయవలెను 4 శాసనోల్లంఘనోద్యమము ననుసరించి తమ యుద్యోగములకు రాజీనామాల నిచ్చియుండిన అధికారులను గ్రామోద్యోగియులను తిరిగి యుద్యోగములను స్వీకరింపగోరినయెడల అట్టివారిని తిరిగి యుద్యోగములందు చేర్చుకొనవలెను. శాసనోల్లంఘనోద్యమ కారణంబున బర్తరఫు చేయబడిన యుద్యోగియులుకూడ తిరిగి యుద్యోగ పదవులు కోరినయెడల వారికాపదవుల నొసంగవలెను

షరా.—పైజెప్పిన షరతులు వెనుకటి సహాయ నిరాకరణోద్యమావసరముగూడ వర్తింప జేయవలెను

5. వైస్రాయిగారు తమ స్వతంత్రాధికారము అమలు పరచిన విశంకుశ శాసనముల నన్నిటిని (ఆర్డినెన్సులు) రద్దుచేయవలెను

పైజెప్పిన షరతులన్నియు ఆమోదింపబడి చెల్లింపబడినపిమ్మట రౌండుటేబిల్ సభయందు కాంగ్రెసు ప్రతినిధులు హాజరు అయ్యేవిషయమును రౌండుటేబిల్ సభ్యవర్గ విషయమును నిర్ణయింపబడును.

పిమ్మట జయకరు గారు మాత్రమే ఆగస్టు ౨౧వ తేదిన పై లేఖను గైకొని సిమ్లాకు వెడలి రాజప్రతినిధితో సంప్రతించిరి ఆగస్టు ౨౮ వ తేదిన సప్రూగారు చేరిరి వీరిరువురు రెండురోజులు కార్యనిర్వాహక వర్గ సభ్యులలో కొందరిని కలిసిరి పైలేఖకు జవాబుగ రాజప్రతినిధిగారు కాంగ్రెసునాయకులకు జూపుటకై లేఖనిచ్చిరి —

ఈ ఉత్తరముయొక్క సాధారణ ధోరణిని బట్టియు అందుగల యంశముల ధోరణినిబట్టియు కాంగ్రెసు కార్యక్రమము మూలమున దేశమున కంతకును ముఖ్యముగ ఆర్థిక దృష్టినిబట్టి యెంతటి హాని కలిగినదియు గుర్తించుటకు ఆయుత్తరము లక్ష్యపెట్టకుండుటను బట్టియు చూచినచో అందుగల సూచనలనుగూర్చి విపులముగా చర్చించుటకు ప్రయత్నించుటవల్ల ఏ విధమయిన ప్రయోజనము గాని ఉండునని మాకు తోచదు. అందుదహరింపబడిన ప్రతిపాదనల నాధారముగాగొని చర్చ జరుగుట యసాధ్యమని నేను స్పష్టముగా చెప్పగలనని నమ్మును. మీరు మరల కాంగ్రెసు నాయకులను మాకగోరినచో వారికిసంగతి స్పష్టపడుననియు నని కోరుచున్నాము,

మనమిాసంగతులనుగూర్చి చర్చించినప్పుడు శాసనోల్లంఘనము విరమింపబడినప్పుడింక నెటులై ఆర్డినెన్సులవసరముండవు. కాబట్టి ఒక్క లాహోరు కుట్రకేసు చట్టగాని దోపిడి కేసుల సందర్భములో తప్ప, మిగత విషయములలో ఆర్డినెన్సులను అమలులో నుంచగోరనని నేను చెప్పియుంటిని కాని శాసనోల్లంఘనము విరమింపబడినదను కారణమును బట్టి సరిగా అట్టివి విరమింపబడిన సమయమునకైస్థానిక ప్రభుత్వములు (రాష్ట్ర ప్రభుత్వములు) గూడ

శాసనోల్లంఘనములో శిక్షింపబడినవారినిగాని అరెస్టయి విచారణలోనున్న వారినిగాని వెంటనే విడుదల చేయుటకు దగిన యవకాశముండునో ఉండదో నిశ్చయముగ నేను చెప్పజాలననిమాత్రము స్పష్టపరచియుంటిని. ఈ సందర్భములో ఉదారభావముతో వ్యవహారమును నిర్వహింప వలసియుండునని నేనెంతగట్టిగ కాంక్షించుచుండినను ఆయా కేసులప్రత్యేకస్వభావములబట్టి సానుభూతితో వారిని ఆయా రాష్ట్రప్రభుత్వములవారు పరిశీలించునట్లు వారికి సలహానొసగుట యొక్కటియే నేను చెయగలిగిన పనియనికూడ అప్పుడు నేను స్పష్టముగ జెప్పియుంటిని కాంగ్రెసువారు శాసనోల్లంఘనమును విరమించి లండను సభలో పాల్గొనగోరినచో వారికుండదగిన ప్రాతినిధ్యమునుగూర్చి మీరు సూచించియున్నారు. ఈ సందర్భములో కాంగ్రెసువారు అధిక సంఖ్యాకత్వము విషయమున సభ మొత్తముమీదనే తమకు మెజారిటీ యుండవలెనని కోరుటలేదని మీరు చెప్పినట్లును అయినను కాంగ్రెసువారికి తగినంత ప్రాతినిధ్యము నమకూర్చవలసినదిగా సార్వభౌముని ప్రభుత్వమువారిని కోరుటలో నాకెట్టియు కష్టముండదని నేను నాయభిప్రాయమును తెలియబరచినట్లును జ్ఞాపకము. కాంగ్రెసు పక్షమువారు తమకిష్టమయిన ప్రతినిధుల పేర్లను వ్రాసియిచ్చినచో అవసరమును బట్టి ఆపేర్ల పట్టికను పరిశీలించుటకు నేనంగీకరించెదనని కూడ నేను చెప్పియుంటిని ఎట్టి పరిస్థితులలో మీ ప్రయత్నములకు తగినఫలము మీరాశించిన ఫలితము కలుగకపోయినను ప్రజలకు పూర్తిగా తెలిసియుండవలయును. అందుచే ఉత్తరములు క్రమముగా ప్రకటించుటకు మాచిరి.

దీనిపై రాయబారులు నెహ్రూ పండితులవద్దకుపోయి జూపిరి వారు గాంధిజీకిని నోటువ్రాసి యిచ్చిరి అందు వారు ప్రభుత్వమువారి దృక్పథము మారలేదని తెలిపిరి. అనంతరము రాయబారులు ఎరవాడ చెరసాలకు వచ్చిరి అచట గాంధిమున్నగు నాయకులకు రాజప్రతినిధి లేఖనుజూపగ వారందరును కాంగ్రెసునకును బ్రిటిష ప్రభుత్వమునకును ఏకీభావమున కాధారము కల్పించుట లేదని తమ నిర్ణయమును తెలిపిరి

ఆంధ్రోన్నత పాఠశాల

(కొడిమేల రామకృష్ణారావుగారు)

ప్రమాదినామ సం||ర భాద్రపద శు|| ౧౧ లు బుధవారంనాటి పత్రికలో సురవరము ప్రతాపరెడ్డిగారు ఆంధ్రోన్నత పాఠశాలను స్థాపించు యావశ్యకతను గూర్చి వెల్లడించిన యమూల్య విషయముల గాంచితిని. అందలి సంపాదకీయ వ్యాసమును గాంచియు మిక్కిలి సంతసము కలిగినది. ప్రతాపరెడ్డిగారు వివరించిన కారణములన్నియు యదార్థములే మన రాజ్యమందు మద్రాసు యూనివర్సిటీకి సంబంధించిన యున్నత పాఠశాలలు ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు జెందిన యున్నత పాఠశాలలు వివిధకళాశాలలు కలిగియుండగా యీ ఆంధ్రోన్నత పాఠశాలను స్థాపింపవలసిన యావసరమేమి కలదని యెవ్వరేని ప్రశ్నింపవచ్చును. యీ ప్రశ్నకు కుశాగ్రబుద్ధిగల ప్రతి ఆంధ్రవ్యక్తియు తదితరులును తమలోతాము కొంచమాలోచన జేయుదురేని ప్రత్యుత్తరమును పడయగలుగుదురు మానవుడు తన విజ్ఞానమును అభివృద్ధి జేసికొనుటకు పెక్కు మార్గములు కలవు అన్యభాషయందు విద్యను పడయుటకంటె మాతృభాషా సహాయమువలనే మిక్కిలి త్వరలో విద్యాభ్యాసము గావింపవచ్చునను సిద్ధాంతము నేటికాలమున సర్వత్రా ముఖ్యముగా అంగీకరింపబడియున్నది గాన నేను ప్రత్యేకముగా వివరింపబనిలేదు యీ సిద్ధాంతము నాధారముగానుంచుకొనియే భారతదేశమున ఉస్మానియా ఆంధ్ర విశ్వకళా పరిషత్తులు స్థాపింపబడినవి ప్రస్తుతమీ రాజ్యమున ఆంధ్రోన్నత పాఠశాలను స్థాపించుటకు అవసరములైన విషయములను శ్రీయుత ప్రతాపరెడ్డిగారే వివరించియున్నారు.

● బ్రిటిష్ యిండియా ప్రాంతములందు తైతము ప్రభుత్వమువారి విశ్వవిద్యాలయములు కళాశాలల వలెనే ప్రజాపోషణమున జరుగు విశ్వవిద్యాలయములు కళాశాలలు పాఠశాలలు లాభదాయకములుగాను ప్రజానురంజకములుగాను నిర్వహింపబడుచున్నవి. శ్రీ రవీంద్ర కవీంద్ర విశ్వభారతి గుజరాత్ విద్యాపీఠము కాశీ హిందూ విశ్వవిద్యాలయము అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ ఢిల్లీ ముస్లిం పరిషత్తు చిదంబరం అణ్ణామలై యూనివర్సిటీ కొల్హాపురిలోని మహిళా విశ్వవిద్యాలయము బందరు ఆంధ్రజాతీయ కళాశాల మొదలగు సంస్థలను తార్కాణముగా గైకొని వీనివలన ప్రజలకు గలుగుచున్న అమోఘములగు లాభములను వీక్షించితిమేని యీ రాజ్యమందలి ఆంధ్రభూభాగమునను ప్రజాపోషణమున కనపరచుకొనిన ఆంధ్రోన్నతి పాఠశాలలయినను లేకపోవుట యెంతటి విచారకరమగు విషయమో పాఠక మహాశయులూహింపవచ్చును. బ్రిటిషు ప్రాంతములందు జమీందారులచేతను, ధనికులచేతను సామాన్య ప్రజాసమూహములచేతను నడుపబడుచు ప్రభుత్వ సహాయమును సైతము పొందుచున్న కళాశాలలు పాఠశాలలు అసంఖ్యాకములుగా యున్నవి. స్థానిక పరిపాలన ప్రజల బాధ్యతపైననే జరుగుచుండుట చేత బోర్డువారిశాలలు మొదలగు పాఠశాలలు లెక్కకుమీరిన ప్రజాసేవ నొనర్చుచున్నవి.

మనరాజ్యమందలి మహారాష్ట్ర సోదరులు మాతృభాషాభిమానులని కొనియాడబడుట, జాతీయతను గుర్తించువారును అగుటచేత కొన్ని సంవత్సరములకు పూర్వమే హైదరాబాదునగరమందు వివేకవర్ధనిపాఠశాల యను విద్యాసంస్థను యున్నత పాఠశాలను స్వక్రమ పద్ధతులపైన స్థాపించి నిర్వహించుచు ఆంధ్రసోదరులకు మార్గదర్శకులై యున్నారు నేటికైనను ఆంధ్రసోదరులు మేల్కాంచి శ్రీ ప్రతాపరెడ్డిగారి పవిత్రాశయముల నెరవేర్చుటకు పూనిన దలయెత్తరేని మిగుల ప్రమాదావహము. ఈ పాఠశాలను విద్యాపిపాసులకు కళాపోషకులగు మన ప్రభుత్వమువారు సైతము యీ ఆంధ్రసంస్థకు గావలసిన సహాయమును గావించెదరు. ముఖ్యముగా ఆంధ్రాభిమానములోను పట్టుదలతోను కార్యనిర్వాహకు రమై కృషి సలుప వలసి యున్నాము,

శ్రీయుత ప్రతాపరెడ్డిగారు సెలవిచ్చినట్టు రెండు లక్షల రూప్యములు యీ సంస్థకు సమకూర్చవలయును. యాదవము మరల షష్ఠిలో ప్రజాదాతలు యొక్క సొమ్ముచేతను

కాదు. ఈవిషయమై శ్రీ ప్రతాపరెడ్డిగారే ప్రతిగ్రామమును ప్రత్యేకముగను ఆహ్వానించి సభలుసమావేశపరచి రాష్ట్రమందలి ఆంధ్రమహాశయుల రావించి కారణయుక్తి ప్రాముఖ్యములను గైకొని పిమ్మట ధనమును సమకూర్చుటకును పాఠశాలను స్థాపించుటకు చేయవలసిన పనులకై కార్యక్రమమునొకదాని నేర్పాటు గావించుటకు ప్రార్థించబడుచున్నారు.

పాఠశాలను హైదరాబాదునగరమున స్థాపించుటయే యుక్తమము ఏలయన హైదరాబాదునగరము నిజాంరాష్ట్రాంధ్ర భూభాగములో చేరినది. విద్యార్థులు నివసించుటకు అనుకూల పరిస్థితులు కావలసినవన్ని లేకపోయినను రెడ్డివిద్యార్థి వసతిగృహము మాదిరి యొకానొక హాస్టలును విద్యార్థులకొరకై పాఠశాలతో బాటునిర్మించుట శ్రేయస్కరము హాస్టలువిషయమెట్లున్నను ముఖ్యముగా పాఠశాలను మాత్రము శాశ్వతముగా నిర్వహింపగలుగు పద్ధతులపై స్థాపింపవలసియున్నది హైదరాబాదునగరమున పాఠశాలను నిర్మించుటకు ధనమధికముగా వెచ్చింపవలసి యుండుననియు హైదరాబాదునివాసమున రాష్ట్రవాసులకు సామాన్యమైనటువంటి అలోని విద్యార్థులకు వ్యయప్రయాసలధికమగుననియు హైదరాబాదునగరమందు సాధారణముగా ప్రజారోగ్యమునకు భంగము కలిగించు వ్యాధులు ప్రబలియుండుననియు మన మూహించితిమేని రెండవ పక్షమున ఓయుగిల్లు నూతనబేదారి ఆఫీసు కాజీపేటకుమధ్యగల విశాల ప్రదేశమును ఎంచినంత గైకొని స్వాశ్రమపాఠశాలను క్రీడారంగస్థలములను ఉపాధ్యాయులు నివసించుటకు సామాన్య గృహములను నిర్మింపవచ్చునని నాయభిప్రాయము. పాఠశాలయేగాక యీ ప్రదేశమంతయు మరలనొక యాంధ్రనగరమే. నిర్మాణము కొదగినదంత యవకాశము కలదు.

పాఠశాలయందలి విద్యావిధానము ఉస్మానియా ఆంధ్ర యూనివర్సిటీల కనుకూలముగా నుండునట్లును అవసరాగా వివేకవర్ధని పాఠశాలయందు ప్రస్తుతమున్న విద్యావిధానము వలెనె (అపాఠశాలయందలి విద్యార్థులు పూనా బొంబాయి కళాశాలలకుగాని, ఉస్మానియా కళాశాలలకుగాని ఉస్మానియా శాలలకుగాని వెళ్లుటకు అవకాశమున్నట్లు) యీ ఆంధ్రోన్నత పాఠశాలయందలి విద్యార్థులకు ఆంధ్ర కళాశాలలున్న రాజమహేంద్రవరము విశాఖపట్టణము మొదలగు ప్రదేశములకు వెళ్లి చదువుటకు గాని, లేక హైదరాబాదునందలి ఉస్మానియా కళాశాలలో చేరి చదువుటకు గాని తగినంత యవకాశముండునట్టి విద్యావిధానము కావలయును పాఠశాలలో ప్రత్యేకముగా పరిశ్రామికశాఖ నొకదానిని స్థాపించి, నేత అద్దకము, మృదంగము, వ్యవసాయము వాణిజ్యవిద్య, కర్మాగారనిర్వాహణవిద్య, అగ్గిపెట్టెలు చేయుట మొదలగు వివిధవిషయములను నేర్పుటకు యేర్పాటు గావింపవచ్చును యీవిషయముల నన్నిటిని ఉచితరీతి మనము పరిష్కరించుకొనవచ్చును గాన పాఠశాలను స్థాపించుటకు పూర్వమువీనిని గూర్చి మనమంతగా చర్చింపజనదు.

వినాలా?

గాంధిమహాత్ముని త్వరలో విడుదల చేయుదురట.

* * * *

సంధి రాయబారములు మరల జరుప ప్రభుత్వమువారు దలచినారట.

* * * *

రౌండుటేబిల్ సభలో కాంగ్రెసు ప్రతినిధులు పాల్గొనకపోయిన సభాతీర్మానము లమలులోనికి రావని ప్రభుత్వమువారు భయపడుచున్నారట.

* * * *

పండిత జవహర్లాలుగారి నిర్బంధ విముక్తికి పదిహేనురోజులే ఆలస్యము గలదు.

* * * *

పండిత మోతీలాలుగారిని విడుదల చేయుటలో ప్రభుత్వము రొత్తయెత్తుకొటి యెత్తినది. ఇది యంతయు ప్రభుత్వ హృదయము పరివర్తన బొందినదని సూచించుటకేనట.

శ్రీమతి మణిబెన్ పటేలుగారికి నాలుగు నెల కఠినశిక్ష విధింపబడెను.

* * * *

ఇటలీ దేశీయుడొకడు సంవత్సరము ౧౬ వేలు ఎలుకలవలన సంపాదించుచున్నాడు.

గుంటూరునందలి శారదానికేతనమువలె, బాలికలకు ప్రత్యేకముగా నొక విద్యాసంస్థను మున్ముందు నిర్మించుటకు ప్రయత్నము చేయవలయునేగాని యీ పాఠశాలతో ఆంధ్ర విద్యార్థినుల కెట్టి సంబంధమును లేకయుంచవలెనని నాయభిప్రాయము.

అరువదిలక్షలకు మించి యాంధ్రజన సమూహము కలిగియున్న నిజాంరాష్ట్రాంధ్ర దేశమునకు కనీసమొక ఆంధ్ర కళాశాల కలిగియుండుట మిక్కిలి యావశ్యకమయినను ప్రస్తుతము ఆంధ్రసోదరులు దృఢవ్రతులై ఆంధ్రోన్నత పాఠశాలను స్థాపించి ఆంధ్రజాతి గౌరవమును గాపాడగోర్కె యుండెదరనియు శ్రీ ప్రతాపరెడ్డిగారి పవిత్రాశయము కార్యరూపమున సఫలమగునట్లు యీ సమయమున నిజాం రాష్ట్రాంధ్ర మహాశయులెల్లరును తమ యుదారత్వమును ప్రకటించెదరుగాతయని విశ్వసించుచున్నాను, శ్రీ పరమేశ్వరుడు త్వరలో మా ఆంధ్రసోదరులను దేశసేవాతత్పరులుగా చేయునుగాక! శీఘ్రకాలములో నిజాంరాష్ట్రాంధ్ర దేశమున, ఆంధ్రోన్నత పాఠశాల స్థాపింపబడుగాక!!!

శుభస్యశీఘ్రమ్

ఊహాపోహవిమర్శనము:—అసహనము—ప్రజాపక్షసభ విద్యామహాసభ కాదా—నూతన సిద్ధాంతము—

ప్రాథమికవిద్యా నిర్బంధావసరము—ఏకభాష ఏకమత్యమునకు సాధనమా—

ప్రజాపక్ష విద్యామహాసభా విషయమున స్థానిక ఉర్దూపత్రిక లెట్టి అభిప్రాయములు గలిగి యున్నవో విచారింపవలసియున్నది. హైదరాబాదు నగరమున నాలుగు ఉర్దూదినపత్రికలుగలవు. ఇందులో ముషీరెదక్కన్ సదభిప్రాయమును గలిగియే యున్నది. రెండవది సహీఫా ఈ సభా తీర్మానములను పిచ్చిమాటలనుటతో సంతృప్తి జెందినది. ఇక మిగిలిన రెండుపత్రికలు రహబరె దక్కన్, సుభెదక్కన్ ఒకటే పాటపాడినవి. ఈ పత్రికల అభిప్రాయమే విమర్శింపదగియున్నది.

* * * * *

అసహనము

ఈ రెండుపత్రికలకు ఈసభయన్న బొత్తిగా గిట్టదు. ఇది రైతుల సభ కాజాలదట. ఈ రాష్ట్రమున ద్వేషము పురికొల్పుటకై చేయబడుచున్న హిందువుల పథయట. ఒక జాతివారే యిందు పాల్గొను చుండుటచే నీజాం రాష్ట్ర ప్రజ కు వర్తించదట. ప్రజలనగ నెవరో తెలిసికొనిన బాగుండెడిది. నిజాం రాష్ట్రములో పెక్కుజాతులవారు నివసించు చున్నను అధిక సంఖ్యాకులు హిందువులే యున్నారు. ప్రజాపక్ష విద్యామహాసభయందు ముసల్మానులు పాల్గొనకున్నను ప్రజాపక్షమను శబ్దము దీనికివర్తించును ఏలయన ఇచ్చటిప్రజలు హిందువులు. స్వమతాభిమానముగల కొందరు “ఇస్లామిసల్తనత్” అని కొన్నాళ్లనుండి చాటుచున్నను, పరిపాలకులు ముసల్మానులగుటచే ఇది అన్వయించునేమో కాని ప్రజలను బట్టిచూచిన పైనామము వర్తించజాలదు.

* * * * *

ఈసభ ప్రజాపక్ష విద్యామహాసభ కాదా?

రహబరెదక్కన్ అభిప్రాయానుసారము ఈ విద్యామహాసభ ప్రజాపక్షసభ కాజాలదన్న ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు [Educational Conference] అని లాంఛనముననైన సమావేశము జరుపుచున్నట్టియు, విద్యాశాఖాధికారులును, కొందఱుపాధ్యాయులును, నగరమునందలి కొందఱు విద్యాధికులును, చేరియున్నట్టియు, సభ ప్రజాపక్షమహాసభ యెట్లగునా? వీరే యీ రాష్ట్రపు ప్రజలా? వీరిలో కొందఱు ప్రజలను అర్థము నకు రావచ్చును. అయినను వీరు అధికసంఖ్యాకులు లేరు.

* * * * *

విద్యామహాసభ చేసినదేమి?

ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు దాదాపు ౧౫ సంవత్సరముల నుండియున్నను ఈసభా కార్యనిర్వాహకులు విద్యాభివృద్ధికై ఇంతవఱకేమిచేసియున్నారో, ముందేమిచేయనున్నారో తెలియదు. కొందఱు భీదవిద్యార్థులకు విద్యార్థివేతనములిచ్చుటయును, సమావేశమునందు ఉస్మానియా విశ్వవిద్యాలయమును పొగడుటయును దప్పవీరుచేయుచున్న ఘనకార్యములేమియు లేవనవచ్చును. ఇవి యే సభోద్దేశములైన ఈసభ యుండినను లేకున్నను సమానమే. ప్రజాపక్షవిద్యామహాసభ యేమిచేసినదని ప్రశ్నింపవచ్చును. విద్యావిధానము నందుగల లోపములను ప్రకటించినది. ప్రభుత్వమును శ్రద్ధవహించుటకై కోరినది. ప్రాథమికవిద్య నిర్బంధపరచుటకై విన్నవించుకొనినది. వీనిని అమలులోనికి దెచ్చుట ప్రభుత్వమువారి పనియగుటచే ఈ సభ యేమియు చేయజాలకున్నది. ఈసంవత్సరమేకూడ ఈవిషయములనే మరల సూచించినది. ఇవి అవసరమని రహబరెదక్కన్ కే ఒప్పుకొనవలసివచ్చినది.

* * * * *

నూతన సిద్ధాంతము.

ఇక రహబరెదక్కన్ నూతన సిద్ధాంతము నకు వత్తము. ఉర్దూభాషనే జనసామాన్యమునకు నిర్బంధముగ నేర్పవలయునట. ఈ సిద్ధాంతము తన తల్లిని విడచి వేరొకస్త్రీవద్ద చనుబాలు గుడువుమని చెప్పినట్లున్నది. ఇట్లుచేయుటకేమైన కారణములున్నవా? ఏకభాష ఐకమత్యమునకు సాధనమని మాతృభాషను విడనాడవలయునా? ఉర్దూ ఒక హిందూస్థానమున పనికివచ్చును కాని ఇంగ్లీషు భాషను నిర్బంధముగ నేర్పినచో ప్రపంచమంతట తెలియును, అందుచే బ్రిటిష్ సంబంధము హెచ్చింపుకొనవలయునను వాదన అంతరించునని రేపు ఇంగ్లీషుమెయిల్ వంటి పత్రికలేవైన సూచించిన మన రహబరె దక్కన్ పత్రిక ఒప్పుకొనునా? ఉర్దూకన్న ఇంగ్లీషునేర్పిన నేలాభమనియు, ఎన్నియోర్చిన తన విషయములను కనుగొనవచ్చుననియు, ఉర్దూవలె తర్జుమాలపై నాధారపడవలసిన అగత్యముండదనియు అనవసర వ్యయము తప్పుననియు ప్రకృతిశాస్త్రముల పరనమున కీభాషయే అవసరమనియు పలువురి అభిప్రాయము అట్టిచో రహబరెదక్కన్ సిద్ధాంతము స్వభాషాభిమానముతో కూడుకొనిన దేగాని సమదృష్టితో చేయబడినది కాదనిచెప్పిన తప్పుగానేరదు. దేశభాషలందు తెలుగు తెన్నుకాన ఆంధ్రమునే యందరు నేర్వవలయునని ఒక ఆంధ్రభాషాభిమాని సూచించిన ఎట్టి విలువ యుండును?

* * * * *

ప్రాథమిక విద్యనిర్బంధావసరము.

ప్రాథమిక విద్యనిర్బంధమేల చేయవలయునో రహబరె దక్కన్ గ్రహించనట్లున్నది. నిర్బంధము ఏదేని ప్రత్యేక భాషాభివృద్ధికొఱకుగాదు. జనసామాన్యమునకు కర్తవ్య నిర్వహణముగూర్చి తెలియుటకును, విద్యరానివాడు పశువుతో సమానుడు కనుకను, జనసామాన్యము పశువులవంటివారు కాకుండినట్లును, మనుష్యత్వము నొసగుటకును, కనీసము ప్రాథమిక విద్య—వ్రాయుట, చదువుట—నిర్బంధము చేయవలయునని కోరబడుచున్నది. అట్టిచో స్త్రీ పురుషులకు వ్రాయను చదువను అన్యభాషలో నేర్పిన ఉపయుక్తమగునా? వారు సులభముగ నేర్చుకొనెదరా?

ఏకభాష ఏకమత్యమునకు సాధనమా?

ఐకమత్యము ఒకభాషవలన సిద్ధించదు కాని సద్బుద్ధి, మతసమానమువలన కలుగును. ఒకేభాష మాట్లాడువారిలో మతభేదములగూర్చియో, ఇతరకారణములగూర్చియో, తగులవులాడుకొనుటలేదా? ఏకభాషయును, ఏకదేశ నివాసులును, అగు అమెరికావారు ఇంగ్లండునుండి వీడిపోలేదా? ఏకభాష సూత్రభావమువేరు. ప్రాథమిక విద్యా నిర్బంధావసరమువేరు. ఏకభాష ఒకరాష్ట్రములేక దేశమువారు వేరొక రాష్ట్రమువారితో వ్యవహారము జరుపవలయునన్నను, అభిప్రాయముల నుతెలుపుకొనుటకును, కావలసియుండును. ఆంధ్ర, మహారాష్ట్ర, వంగ, గుజరాతీ మున్నగు వివిధ భాషలు మాట్లాడువారైకమత్యముతో నున్నారుకదా? కనుక పైకిమైత్రికై ఉర్దూను నిర్బంధము చేయవలయునని చెప్పుటయు లోన స్వభాషాభిమానము నుండుటయు శుద్ధతప్పు. భావికాలమున హిందూస్థానమునందు వ్యవహారభాషగ హిందీ యుండునుగాని ఉర్దూయెన్నటికినికాదు. ఇకనైనను ఈ యభిప్రాయము కలవారు తమ యూహాలకట్టిపెట్టుకొనుట మేలు.

«యుగంధరుడు”

జాల్నాలో అమితవర్షము

రాత్రినుండి ఉదయము ౧౦ గంటలవఱకు
౭ ౩౯ ఇంచులయెడతెగనివర్షము కురియుట
ఇద్దరు మనుజులు మృత్యువాతంబడుట
ఎన్నియోగృహములు శిథిలములైపోవుట

అబాన్ ౧౩ తేదీనాడు రాత్రినుండి జాల్నాలో వర్షము ప్రారంభమయ్యెను. ఉదయము ౧౦ గంటలవఱకును ౭ ౩౯ ఇంచులవర్షము కురిసెను. ఇందుచే నది యుప్పొంగినను కొలువులు జలబాహుళ్యముచే అగిపోవుట చేతను పురాతనతటాకమును, తెగిపోవుటచేతను పూర్వపుజాల్నాలో నీరునిలచి ఉదయము ౫ గంటలనుండి ౧౧ గంటలవఱకు పట్టణము భయానకదశలోనుండెను. ఈసంగతి విని ఇచటి మున్సిపులగు మోల్వమహమ్మదు అబ్దుల్రహీము సాః ఎక్సైజుతహసీల్దారు నగరము విషమావస్థలోనున్నదని తెలిసికొని సమీపగృహములను ఖాళీ చేయించుచు పోలీసుసూపరింటెండెంటు సాః గృహమువకేగి వారిని రక్షకభటులను సహాయముగాగొని గ్రామపంచాయతము గావించుచు ప్రజలకు ధైర్యము నొసగిరి. వీరికి సహాయముగ సర్కిల్ ఇన్స్పెక్టరుగారుకూడ వచ్చేసిరి. మున్సిపుగారు వర్షములో లోతునీళ్లలో తడియుచు కష్టములకోర్చి అధైర్యముగానున్న ప్రజలకు ధైర్యము నొసగిరి. ఈ వర్షాపాతమువలన నిద్దరు మనుజులు మృత్యువాతబడిరి. వీరి గృహమునకు స్వయముగ మున్సిపుగారేగి యోదార్చిరి వీరితోపాటు సర్కిల్ ఇన్స్పెక్టరుగారుకూడ నుండిరి. ప్రజలయధైర్యముపై మున్సిపుగారెంతయో మోదించిరి. ఈ వానవలన పెక్కుగృహములు శిథిలములై పోయినవి కాని పై ప్రముఖులవలన ప్రజలెందరో ప్రాణాపాయమునుండి తప్పించుకొన గలిగిరి. ౨౫ సంవత్సరములనుండి యిట్టి జలప్రళయము సంభవింపలేదని వృద్ధులు అనుచున్నారు. ప్రజల ప్రాణములగాపాడినందులకు మున్సిపుగారును సర్కిల్ ఇన్స్పెక్టరు వందనీయులు.

గోలకొండపత్రిక

ప్రమాదూలనామ సం॥ భాద్రపద బ॥ ౫

శనివారము

రహబరె దక్కను పత్రిక యొక్క విపరీత సిద్ధాంతము

—

సాగరమునందలి ఉర్దూ పత్రికలలో ప్రాముఖ్యత వహించియున్న "రహబరే దక్కను" పత్రికగత విద్యా మహాసభ విషయములో చేసిన యాక్షేపణ లన్నిటిలోను నిర్బంధ ప్రారంభవిద్యను గురించి చేసిన యాక్షేపణ మాదృష్టికి విపరీతముగా దోచుచున్నది. పై పత్రికయొక్క యభిప్రాయమున నిర్బంధ ప్రారంభవిద్యను ప్రవేశపెట్టుట మంచిదే యౌట, కాని నిర్బంధము విద్యార్థి "మాతృభాష" విషయములో మాత్రమే యుండవలయుననుట సమంజసముకాదట! నిర్బంధ ప్రారంభవిద్య ఈ రాష్ట్రమునందు ఉర్దూభాషలో నుండవలయునని "రహబరే దక్కను యొక్క వాదము. ఇదియే మాదృష్టికి విపరీత సిద్ధాంతముగా గానవచ్చుచున్నది.

ప్రపంచమునందు నేటకాలమున ఏయే దేశములందు నిర్బంధ ప్రారంభవిద్య నేర్పబడుచున్నదో ఆ దేశమునందెల్లవిద్యార్థులు మాతృభాషలోనే దీనిని నేర్పుచున్నారు. సాధారణముగా ప్రారంభవిద్యయే మాతృభాషలో నేర్పుట ఆచారము. దీనికి విరుద్ధముగా ప్రారంభవిద్యలో రెండవ తరగతినుండియే పరభాష నేర్పుపద్ధతి ఈరాజ్యములో— అనగా నిజామురాష్ట్రములో—తప్ప ఎచ్చటనులేదు. ఒకవేళ సాధారణ స్థితిలో ప్రారంభవిద్యయందు ఇతర భాషలతో పనిగొనుచు దుటను ఉపేక్షించినను, ప్రజలనుశాసనముద్వారా నిర్బంధించుటయేఅవసరమైనప్పుడుస్థితిగతులు కొంత తీవ్రతరమగును. చదువుకొన పోవుట యొక నేరముగా చేయుటయే అసాధారణ పద్ధతికదా అందులో "నీవు భాషనునేర్చుకొనినచో శిక్షింతును" అని విద్యార్థిని, బలవంతపెట్టుట ఏసభ్య రాష్ట్రపు శాసనసభలును అంగీకరించవు ఇట్టి ఆచారము ఎచ్చటను లేకపోవుటయే కాక ఇట్టి నిర్బంధమును ఈ రాజ్యములో ప్రవేశపెట్టినచో, ప్రభుత్వమువారి విద్యా విధానముపట్ల ఇదివరకే అనుమానముతో నున్న ప్రజల హృదయములు మరింత కమపూరితములగునని మాకు సంశయము లేదు కనుక ఈ విచిత్రసిద్ధాంతము రహబరె దక్కనుయొక్క పూర్వపు అభిప్రాయము వలెనే తూష్ణీంభావముతో చూడదగినదైయున్నది

పై పత్రికాధిపతిగారు ఏను సిద్ధాంతమునకొక కారణము చెప్పియున్నారు. "హైదరాబాదీయ జాతి" యొక్క నిర్మాణమునకిది యత్యంతావసరమట! ఇట్టి విచిత్రవాదము నింతకుముందొకసంవత్సరముక్రింద జేయుచు "స్వదేశభాషలను వెనుకకు నెట్టివేయవలయు"నని రహబరె దక్కన్ అభిప్రాయమిచ్చియుండెను. అందునకు మంచి జవాబు దొరకియుండెను. కాని పై పత్రికకు హైదరాబాదు జాతీయతా స్వప్నముయొక్క కలవరింపు ఇంకను వదలకున్నది. "రహబరెదక్కను" ప్రతిపాదించుచున్న ఈ నూతన "జాతీయత" యొక్క స్వరూపము మాకు బోధపడుటలేదు. "హైందవజాతీయత" (Indian Nationalism)యందుమాకు సంపూర్ణ విశ్వాసము కలదు. అనగా భారతవర్షము ఆసేతు హిమాచలముకులమత సంప్రదాయముల భేదమువలన విడివడకుండ ఒక జాతిగా నుండుట అత్యవసరమని మేము విశ్వసించుచున్నాము. దీనిలోని ప్రాంతములగు ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటకాది భాషాభాగములు హైందవ జాతీయతా తత్వమునకు భిన్నభావములేకుండ అంతర్భాగములుగ ఏకత్వమును వహించుట అవసరమని బుద్ధిమంతులందరునంగీకరింతురు.జాతిని గాని జాతియొక్క అంతర్భాగమునుగాని శాస్త్రీయముగ నిర్మించు శక్తిభాషకు కలదు. కనుక హిందూదేశములో ఆంధ్రజాతీయత మహారాష్ట్ర జాతీయత కర్ణాటకజాతీయత అను మాటలకు అర్థమున్నది ఎన్నటికైన నివి సాధ్యముకావచ్చును. కాని మూడు భాషలు మాట్లాడు వేర్వేరు జిల్లాలుగలిగి వైశాల్యములో హెచ్చు తగ్గులు రాజకీయ కారణముల వలన నప్పుడప్పుడగు యొక రాజ్యమునకు జాతీయత ఎట్టిదో దుహ్యము. ఇట్టి రాజ్యమున రాజకీయ భాషయగు ఉర్దూ మాతృభాషగా గలవారు నూటికి పట్టుమని పదిమందియైనలేరు. ఇట్టి స్థితిలో ఉర్దూ భాషలో నిర్బంధ ప్రారంభవిద్యను నేర్పవలయునను సిద్ధాంతము ఆలోచనకలవారెవరికిని రుచింపదు. రహబరెదక్కనుకు తప్ప ఇట్టి యూహ ఇదివరకెవరికిని స్ఫురించినట్లుకానరాదు ఇంగ్లీషుభాషలో నిర్బంధప్రారంభవిద్య హిందూదేశమునందంతటను నేర్పవలయునని ఎవరైన సూచించిరో ఎంత సమంజసముగ నుండునో రహబరె దక్కన్ సూచనకూడ అంతే బాగుగనుండును? ఇట్టి సూచన నెవరును ముఖ్యముగ దలంపగూడదని మేము ప్రార్థించుచున్నాము.

ఇంగ్లాండు ప్రయాణము

సహీఫా దిన పత్రిక యధికారులగు మొహాతముమ్ లుమాలుగు మౌల్వీ మహ్మదు అక్బరు సా॥ రౌండుటేబిల్ సభగూర్చి ఇంగ్లండుకేగ గలరనియువీరు ప్రభుత్వమువారికి కొంతధనము అప్పుగా నిచ్చునట్లువిజ్ఞప్తి పంపుకొనిరని యు తెలియుచున్నది.

ఆర్థిక శాఖా మంత్రిగారగు నవాబ్ సరు హాయిదరు నవాజుజంగు బహదురు రాజకీయ శాఖామంత్రిగారగు నవాబు మెహదీ యారుజంగుబహదురు సోమువారముసాయ మూడుగంటలకు నాంపల్లి స్టేషనునుండి రౌండు టేబిల్ సభా ప్రతినిధులుగ ఇంగ్లాండుకు పోవుటకు బొంబాయికి వెళ్ళెదరు.

ఉద్యోగపరిమితి

భూమిశ్యాబాయముశాఖా మంత్రిగారగు సర్ రిచర్డు కేవిలిస్టు లెంము గారియుద్యోగ పరిమితియందు రెండు వత్సరములు హెచ్చించుటకు ప్రభువుగారంగీకరించిరి

అలవెన్సు

అరాయిషుబర్దా అసిస్టెంటు ఇంజనీయరుగు చందూలాల్ గారికి వారి నియామక దినమునుండి రు ౭౫ ల అలవెన్సు నొసగుటకు ప్రభువు గారంగీకరించిరి.

స్థానిక వార్తలు

యువరాజుల ప్రయాణము

రాబోవు మార్చినెలలో యువరాజులగు ఆజంజా మొజుజ్జంజా బహదురులు ఇంగ్లండునకేగెదరని, తెలియుచున్నది

యువరాజుల ఏ. డి. సి.

యువరాజులకు ఏ. డి. సి. గా సైన్యాధిపతులగు నవాబు ఉస్మాన్ యారుజ్జాలా బహదురుపుత్రులును రాజకీయశాఖామంత్రిగారగు నవాబు మెహదీ యారుజంగు బహదురు పుత్రులును నియమింపబడిరి.

ఆర్థిక శాఖా మంత్రులు

నవాబు హైదరు నవాజుజంగు బహదురుగారి యుద్యోగ కాల పరిమితియందు రెండు సంవత్సరములు హెచ్చింపబడినది

ఆర్థిక శాఖోద్యోగులువీరి గౌరవార్థవిందుచేసిరి, వీరికి వైద్యకార్యములు నిర్వహించినందులకు రు ౨౦౦ అలవెన్సు మంజూరయ్యెనుకదా! ఈ అలవెన్సు ఆర్థిక శాఖనుండి యిచ్చుట అంగీకరింపబడినది,

బ్యాండు వాద్యము

నిజాం ప్రభువుగారు ఔరంగాబాదునకు పోవుచుండుటచే సోమవారమునాడును అక్టోబరు ౩ నుండి ౧౫ వ తేదివరకును పూరోద్యానవనమున నగర రక్షకశాఖ బ్యాండు వాద్యము జరుగదు.

హైదరాబాదు నూలు వడకు సంఘము

ప్రేంబాగు రెసిడెన్సి బజారునందు పద్మజానాయుడు గారి యాజమాన్యమున నూలు వడకు సంఘస్థాపనోత్సవము జరిగెను, ఈ సంఘమువారు హిందీభాషకూడ నేర్పుదురు చర్ఖా తక్లీ ప్రదర్శనము జరిగెను.

గ్రంథ నిషేధము

హైదరాబాదు రెసిడెన్సి ప్రభుత్వమువారు "హైదరు ఇండియా" యను గ్రంథమును నిషేధించిరి.

కళాశాలాధ్యక్షులు

చాదరుఘాటు హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు మౌల్వీసజ్జాదుమర్జా ఎం,ఏ (ఆక్సను) అక్టోబరు ౩ నుండి ప్రారంభమునడు విద్యాబోధన కళాశాలాధ్యక్షపదవి స్వీకరింతురు.

ప్రస్తుతము కళాశాలాధ్యక్షులుగా నున్న మౌల్వీ మహమ్మదు వాహిజుల్లా సా॥ బి ఏ బి. టి తమ పూర్వపదవియగు గుల్బర్గా సుబా విద్యాశాఖ మొహతమిము పదవి పైయేగెదరు

సహాయము

నాంపల్లి ఆస్పాటల్ ఉలుము పాఠశాలకు ఒక సంవత్సరము సహాయము హెచ్చుచేయుటకు ప్రభుత్వమువారంగీకరించిరి

సెలవు

యుపాధ్యాయినుల పాఠశాల ప్రిన్సిపలగు మిసెస్ బాసీరు వ్యాధిగ్రస్తులు యగుటచే ఆరు నెలలసెలవుకొరకు విజ్ఞప్తి పంపిరి, అంగీకారమగునని విశ్వాసముచే నాంపల్లి జనానా కాలేజి మదద్గారగు మిసెస్ అబ్దులభ్యారు పెరిపదవి పొందుటకొరకు యివ్వబడినది.

పరీక్షలలో చేరుటకాజ్ఞ

౧౩౩౯ ఫ సివిలుసర్వీసుపరీక్షలో కృతార్థులైన అభ్యర్థులు బోర్డింగులోనుండవలయును. వ్యయములు స్వయముగ భరించవలయును.అన్ని పాఠ్య పుస్తకములు గైకొనవలయునను షరతులపై పరీక్షలోచేర్చుకొనుటకాజ్ఞయైనది.

ప్లేగు

మాసీమదాబాద్ బాజారులో ప్లేగువలన నలుగురు మరణించిరని తెలియుచున్నది

—

కాంగ్రెసు అక్రమసంస్థయా?

బంగ విపప సంఘమువారు కాంగ్రెసు విస్తారొద్దతి కలిగియుండుటచే భారతదేశమంతటను అక్రమ సంస్థయని బ్రిటిష్ ఇండియావారు ప్రకటించవలయునని తీర్మానించిరి రౌండుటేబిల్ సభలో పరిపాలనయందు మార్పు చేయబడినను, ప్రస్తుత ప్రభుత్వ వ్యతిరేకోద్యమము ఆగిపోవువంతవరకు పరిపాలనా విధానము మార్చరాదని సూచించిరి

ఉత్తరములు

గద్వాల చరిత్ర

గద్వాల సంస్థాన చరిత్రను శ్రీమంతరాజాసోమేశ్వర రావు బహద్దరు వారే వ్రాయించుచున్నారు. సంస్థానచరిత్ర సంబంధమగు గ్రంథములుగాని శాసనములుగాని యితర ఆధారములు గాని యెవరియొద్దనైన నుండినయెడల శ్రీ రాజా గారికిగాని నాకుగాని తెలిపినచో కృతజ్ఞతతో వందనము లర్పించుచు ఉపయోగింపబడును. అని విన్నవించుకొనుచున్నాను.

ఇట్లు,
వనపర్తి వేంకటకృష్ణకవి

నాయిండ్లు క్షత్రియులా?

నాయిండ్లు శూద్రులు కారు క్షత్రియులు కారని పలువురు బ్రాహ్మణులు అభిప్రాయపడుచున్నారు. కావున చరిత్ర పరిశోధకులును విద్వద్వరేణ్యులును ఈ యంశమును పరిశోధించి నాయిండ్లెవరో తెలుపగోరుచున్నాను.

(ఒక అభిలాషి)

హైద్రాబాదు వ్యవసాయ శాఖ

ఈ కార్యాలయము నాంపల్లి స్టేషను రోడ్డుపైనున్నది. ఇందులో ఇనుపసామగ్రి వెన్నతీయు యంత్రములు వేరుసెనగగింజలను వ్రేళ్లతో పనిలేకుండ వలిచెడు యంత్రములు మొదలగునవి అనేకరకములగు వ్యవసాయపనిముట్లు ప్రదర్శనముగా పెట్టబడియున్నవనియు ఇందులో వివిధదేశపు ఉత్పత్తి వివిధదేశపు వ్యవసాయజంతువుల పటములు చిత్రపటములు నాటుట కలుపుతీయుట మొదలగు చిత్రములు కొన్నియు చూడ వలసినవి యున్నవనియు నాయొక మిత్రునివలనవిని చూచుటకు వెళ్లితిని కాని అరోగ్యముపై సన్నిహితుండగుట మూసి వేయబడియుండెను అక్కడవుండు ఒక చప్రాసీతో విచారించగా కొంతకాలమునుండి అది మూసివేయబడి యున్నదనియు దాని స్టోర్ కీపర్ రావుటలేదనియు తెలిసెను కార్యాలయమందు ఒక ప్రకటన యున్నది దానిలోని సారాంశమేమనగా ఎక్కువ దిగుబడి లొనర్చు త్రవ్వక యొంతవరకు పడునది తెలిసికొనుటకు ఒక యంత్రమున్నదనియు వ్యవసాయదారులు కోరినయెడల ఒక వ్యవసాయ ఇంజనీయరు వచ్చి దానితో తెలిసికొని పైరుపడు విషయమై సలహా యిచ్చునని యున్నది ...... వారికి గాలనముకొన సరివదియు యున్నది వ్యవసాయ శాఖవారు యంత్రములను కవేలియుంచి ఉర్దుభాషలో ఒక ప్రకటన గోడపైని వేసినంతనే తమ కర్తవ్యము పూర్తి కాగలదని మన దేశపు బీదరైతుల వెందరో సందేహపడి రూపాయలతో బావులు త్రవ్వించుచు ఎండలు పడియు నీళ్లుపడక ధనవ్యయముచే నిరుత్సాహులగుచున్నారు. ఇట్టి యంత్రమున్నదని తెలిసిన ఎక్కువ నష్టము పడకుండ యంత్రముచే తెలిసికొని బావులు త్రవ్వించుకొని ధనవ్యయము తప్పించు కొనవచ్చును. వ్యవసాయము మంచిస్థితిలో నుంచుటకు ఇంకను అనేక సలహాలచే బీదరైతులకు తోడ్పడవచ్చును. ఇట్టి శాఖ ప్రభుత్వమువారిచే పలుతావుల స్థాపించబడియున్నదని చాలమంది రైతులకు తెలియదు. అనుదప్పు తోటల పురుగులు మొదలగు రోగము మొదలగు పంటల బాధ్యములను నివారించుటకు అనేక విధములగు సహాయము చేయవలయును ప్రతి సంవత్సరము ఈ పురుగులచే అనేక తోటలు పాడగుచున్నవి ఈశాఖవారు చిన్న చిన్న గ్రామములలో నుండిన యవల రైతులనుద్ధరించిన వారగుదురు.

ఈ పత్రికలో నేను వ్రాయుటకు కారణమేమన ఇట్టి యంత్రములు వ్యవసాయదారులకు సహాయము చేయుటకు వ్యవసాయ శాఖయందున్నవని యెవరు తెలుసుకొనుటకు వారు వ్రాసినారు. ఈశాఖచే బీదరైతులు లాభమునుపొందుదురు గాక యని కోరుచున్నాను.

[ఒక వ్యవసాయాభిమాని]

గ్రామసమాచారములు

ఘరఖునగరము

(సంచారి)

దత్తాత్రేయ భక్త సమాజము

ఆదివారము ౨౦|| తే|| నృసింహాచారి హరిదాసుగారు సుమారు ౭ గం|| లకు చావిడి సమీపమున నిలచి తాము ధర్మప్రబోధక ప్రచారకమండలి సభ్యులనియు బాల్యవివాహ శాసన నిషేధము గూర్చి రాత్రికి యుపన్యసించెదమనియు తెలిపిరి రాత్రి ౧౦ గంటలకు హరికథ ప్రారంభమయ్యెను రామాయణములో అంజనేయుల లంకా ప్రవేశము మటుకు వారు చెప్పిరి.

దత్తాత్రేయ సమాజ సభ్యులు హరిదాసుగారి మహజరుపై సంతకములు చేయవలయునా లేదాయని చర్చించుచుండిరి. ఇంతలోకి హరిదాసులవారువచ్చి తమ ధోరణి సాగించిరి

వీరు వెడలిపోయిన తరువాత భజనసమాజాధ్యక్షులగు గోపయ్యగారచ్చటికి వచ్చి కూర్చున్నవారిని తిట్లతో సత్కరించి వెడలిపోయిరి, పిదప సుమారు రెండు గంటల రాత్రికి హరికథ సమాప్తమైన తరువాత వేలూరి నృసింహాచార్యుల వారు శారదాబిల్లు అను నొక శాసనమును, కొందరు ప్రభుత్వోద్యోగులు స్వార్థపరులై యజమాని మోసగించి ధర్మమును నిర్మూలించి ఈ భారతదేశమును అమెరికావలెనో యూరోపువలెనో చేయవలెనని యెంచి క్రైస్తవమత వ్యాపకములవలన చేయుచున్నారనియు అగి పవిత్రమైన ధర్మమునకు విరుద్ధమనియు మన తలిదండ్రులను మనము గౌరవింతుమేని పవిత్రమైన ధర్మాభిమానులగుదుమేని తమ దగ్గరనున్న మహజరుపై సంతకములు చేయవలెననియు ఉపన్యసించిరి.

పిదప తరువాత అవధానిగారు లేచి యీవిషయమున తమ యభిప్రాయములను వెలిబుచ్చుటకు సభానుమతినిపొంది పై హరిదాసులవారు చెప్పిన విషయములను ఖండించుచు సుమారొక అరగంటకాల ముపన్యసించిరి. ఈ హాపలనే ప్రసాదము వినియోగము చేయుటచే యందరు వెడలిపోయిరి

రెండవనాడు

కీర్తన ముగిసిన తరువాత మహజరు సంతకములకు తేబడెను సమారు ౨౦౦ జనులలో ౩౦ లేక ౩౫ గురుమాత్రమే సంతకము లొనర్చిరి

ఆసిఫాబాదు

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

పరమాత్మానుగ్రహమువలన ఇచ్చట వర్షములు సరిగా కురియుచున్నవి రాజూరా మానిక్ ఘడ్ తాలూకాలో కలరా వ్యాపించి ఇచ్చట నిత్యము ౩-౪ గురు చనిపోవుచున్నారు. ఆరోగ్య శాఖాధికారులు శ్రద్ధవహించెదరుగాక

శ్రీ గణేశోత్సవము

ఇచట గణేశోత్సవము బాగుగ జరుపబడినది ఎట్టి కల్లోలము జరుగలేదు

పాకాల

(ఒక విలేఖరి)

ఈ భాద్రపద శు|| ౯ నాడు గుడేరావు దేశపాండ్యాగారు కీర్తిశేషులైరని తెలుపుటకు చింతిల్లుచున్నాను వీరివయస్సు ౭౦ సంవత్సరములు వీరు రెండు వత్సరముల క్రింద సచ్చిదానంద ఆర్యభాషా నిలయము స్థాపించి దాని వృద్ధికై యెంతయో కృషిసలిపి ఇట్టి భాషాభిమానులు కాలధర్మము నొందుటచే భాషానిలయము అనాథమయ్యెనని చెప్పవచ్చును. పరమేశ్వరుడు వీరి ఆత్మకు శాంతినొసగు గాత!

లండను వణిజుని హితవు

స్వాతంత్ర్యము లభించువరకును సమరమును కొనసాగించుచునే యుండవలయును.

లండను నుండి యొకఘర్మ్ బొంబాయి లోని వర్తకునికివ్రాసిన నీలేఖను బొంబాయి క్రానికల్ ప్రకటించెను.

మేము మీ స్వాగతలేఖను, కరపత్రమును అందుకొని తమకు కృతజ్ఞత నర్పించుచున్నాము.

మా పత్రములవలన హిందూ దేశవార్తలు తెలియుటలేవని చెప్పుటకెంతయు యాశ్చర్యము గలుగుచున్నది. మీ యదృష్టము మంచిగానుండు గాకయని మేము ప్రార్థించుచున్నాము.

ఇంతేగాక మీకు బహుత్వరగా, స్వాతంత్ర్యప్రభుత్వము లభించునని నమ్ముచున్నాము. ఎందుకనగా ప్రస్తుత స్థితులు తొందరగా చక్కజేసికొందురని మాకు పూర్తి విశ్వాసము గలుగుచున్నది. కాని మీరు మీఆశలను మాత్రము బారద్రోలగూడదు. మీకు స్వాతంత్ర్యము లభించువరకు మీరీ విధముగనే స్వాతంత్ర్య సమరమును విజయవంతముగ కొనసాగింపవలయునని మాకును హిందూదేశ క్షేమాభిలాషులకును మేము సలహా నొసగుచున్నాము. భగవంతుడు అన్ని జాతులవారిని ఏకరక్తముతోనే యుత్పత్తి యొనరించినాడు. ఇందుచేత మనమందరమును సమానాధికారముల గల భగవంతుని పుత్రులము

మాకు స్వాతంత్ర్యముపైననే నమ్మకము గలదు. భగవంతుడీ జగత్తును ఏకజాతి పరిపాలన కొరకే సృష్టించలేదు. ప్రతి జాతియు స్వాతంత్ర్య జీవితము గడపుటకే యుత్పత్తి యొనరించెను. ఒక జాతియ వేరొక జాతీని స్వాధీన పరచుకొనియుండు టెందులకు?

ఇవియన్నియు కాలముయొక్క గుర్తులు ఒకవేళ మీరు మా వాక్యములను నమ్మకుండవచ్చును. ఇపుడు సమయము అందజేరినది భగవంతుని న్యాయపరిపాలన మన సమీపమున గలదు. అందరికిని తగినబహుమానము లభించును హిందూ దేశము లెగినన్ని కష్టముల ననుభవించినది. హిందూదేశీయులిక ముందు చాలదినములు ఇతర దేశీయుల దాసులుగానుండజాలరు. ముందు ఒకటి రెండు వర్షములలో హిందూదేశము విదేశ బాధనుండి విముక్తినొందును కావున తాము తమకోర్కెల సాఫల్యము గలుగువరకు మీ యుద్ధమును సంక్షేపించకుడు. ఐర్లాండు స్వాతంత్ర్యము కొరకు యుద్ధమొనర్చి స్వాతంత్ర్యము బడసినది ఆవిధముగనే మీరును చేయనగును. విజయము చేరువనేయున్నది కనుక సమరమును సాగించుడు.

I. రెడ్డి జనసంఘము కడప

దిగువ విద్యార్థులకు ౧౯౩౦-౩౧ సంవత్సరముకొరకు విద్యార్థివేతనము లొసగబడినవి.

I

వనపర్తి మహారాజాగారి విద్యార్థివేతనము

బి. రంగారెడ్డి మాంచెస్టరు విశ్వ విద్యాలయము బి. ఎస్ సి ఆనర్సు రు ౫౦

పి. రామచంద్రారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయము బి ఎ జూనియరు రు ౧౦

ఎమ్. సదాశివారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ బి ఎ జూనియరు రు ౧౦

పి ఆర్ రామచంద్రారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయము బి ఇంజనీరింగు రు ౧౦

కె లక్ష్మీకాంతరెడ్డి నైజాం కళాశాల ఇంటరు జూనియరు రు ౧౦

బి నరసింహారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయము ఇంటరు జూనియరు రు ౧౦

బి వీరారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయము ఇంటరుజూనియరు రు ౧౦

మేడపాటి సుబ్బారెడ్డి ఆంధ్రక్రిస్టియను కళాశాల గుంటూరు బి ఎ సీనియరు రు ౧౦

ఎ బి వర్దారెడ్డి నైజాం కళాశాల బి ఎ సీనియరు రు ౧౦

పల్లపల్లి వీరారెడ్డి పి ఆర్ కాలేజి కాకినాడ బి ఎస్ సి జూనియరు రు ౧౦

టి ఎ రామనాథరెడ్డి పచ్చయప్ప కళాశాల బి ఎ జూనియరు రు ౧౦

మల్లికి ఆవ్వారెడ్డి పి ఆర్ కాలేజి బి ఎ జూనియరు రు ౧౦

కె వెంకటరెడ్డి ఆంధ్ర క్రిస్టియను కళాశాల బి ఎ జూనియరు రు ౧౦

నూక సుబ్బరెడ్డి వి ఓ కాలేజి అనంతపురము బి ఎ జూనియరు రు ౧౦

కే నరసారెడ్డి క్రిస్టియను కాలేజి మద్రాసు " "

ఎ రామకృష్ణారెడ్డి మెడికల్ కాలేజి " ఎల్ ఎం పి మొదటిసంవత్సరము రు ౧౦

ఎమ్ రామకృష్ణారెడ్డి " విశాఖపట్టణము " రు ౧౦

కె రామిరెడ్డి " మద్రాసు " రు ౧౦

ఎమ్ సుబ్బిరెడ్డి వి వి కాలేజి అనంతపురము ఇంటరు జూనియరు రు ౧౦

ఎమ్ రామచంద్రారెడ్డి క్రిస్టియను కాలేజి మద్రాసు " "

కొండ కొండారెడ్డి పి ఆర్ కాలేజి కాకినాడ "

ఆర్ వెంకట కృష్ణారెడ్డి క్రిస్టియను కాలేజి "

[illegible] రామిరెడ్డి వి వి కాలేజి " "

II [illegible] విద్యార్థివేతనములు

ఎమ్. గోవిందరెడ్డి [illegible] బి ఎ సీనియరు రు ౧౫

[illegible] బి ఎ ఆనర్స్ మొదటిసంవత్సరము రు ౧౫

[illegible] బి ఎ జూనియరు రు ౧౫

[illegible] అగ్రికల్చరల్ కాలేజి [illegible] మొదటిసంవత్సరము బి ఎ సి రు ౧౫

[illegible] స్కూల్ [illegible] ఫారము రు ౫

[illegible] " "

[illegible] " "

[illegible] " [illegible] ఫారము

[illegible] హైస్కూల్ [illegible]

[illegible] ఫారము రు ౫

[illegible] " " "

[illegible] " " "

[illegible] " " "

[illegible] " [illegible] "

[illegible] " " "

III మునగాల విద్యార్థివేతనములు

జి కొండారెడ్డి అగ్రికల్చరల్ కాలేజి కోయంబత్తూరు బి ఎస్ సి రెండవసంవత్సరము రు ౧౦

టి వెంకటరమణారెడ్డి బి ఎస్ సి మొదటిసంవత్సరము రు ౧౦

ఎ. సరస్వతమ్మ ఎల్. డబ్ల్యూ స్త్రీవైద్య కళాశాల బి. ఎస్. సి. మూడవసంవత్సరము రు ౧౦

మిస్ ఎ. సూర్యాదేవి ఇండియా గవర్నమెంటు స్కూలు మెడికలు మద్రాసు } బి. ఎస్. సి. రెండవసంవత్సరము రు ౧౦

ఎమ్. ధనలక్ష్మమ్మ గవర్నమెంటు బాలికా పాఠశాల అనంతపురము } ఎవధారము రు ౫

ఎన్. సుబ్బమ్మ ఆర్ట్ శారదవిద్యాలయము మద్రాసు రు ౫

IV మద్దపల్లి రామచంద్రారెడ్డిగారి విద్యార్థివేతనములు

కె. వెంకట సుబ్బారెడ్డి వి. ఆర్. కాలేజి నెల్లూరు ఇంటరు జూనియరు రు ౧౦

V సంఘపు విద్యార్థి వేతనములు

కె రామారెడ్డి ప్రెసిడెన్సీ కాలేజి మద్రాసు బి ఎ ఆనర్స్ సీనియర్ రు ౧౦

కె రామలింగారెడ్డి "

ఆర్ టి రంగారెడ్డి ధియొసాఫికల్ కాలేజి మదనపల్లి బి ఎ సీనియరు రు ౧౦

జి కృష్ణారెడ్డి వి వి కాలేజి అనంతపురము బి ఎ జూనియరు రు ౧౦

వి సుబ్రహ్మణ్యారెడ్డి వూరీస్ కాలేజి వేలూరు ఇంటరు సీనియరు రు ౧౦

కడప కోటిరెడ్డి వి ఆర్ కాలేజి నెల్లూరు ఇంటరుజూనియరు రు ౧౦

వి వెంకటాచలపతిరెడ్డి ప్రెసిడెన్సీ కాలేజి మద్రాసు ఇంటరు జూనియరు రు ౧౦

K. గంగాదేవమ్మ ఎల్. డబ్ల్యూ స్త్రీ కళాశాల ౫ ఫారము రు ౫

పి నరసమ్మ ప్రెసిడెన్సీ [illegible] బాలికా పాఠశాల మద్రాసు ౫ ఫారము రు ౫

కె కోటిరెడ్డి
(కార్యదర్శి)



ఈ సిగరెట్లు
అన్నిచోటనూ
దొరకును. ఎ
ల్లప్పుడు ఒకటే
ధర, ఒకటే రకం.

హనిడ్యూ సిగరెట్లు

BEARS'
HONEYDEW
TRADE MARK
CIGARETTES
NONE GENUINE UNLESS SIGNED
T. BEAR & SONS
HONEYDEW

మూడు
అణాలు

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨ సంఘోద్ధరణము	౦-౮-౦
౩ పంచముల చరిత్ర	౦-౪-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౦-౪-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జీడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములు ఉచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

కొన్ని కుబూలియ్యతులు నూటికి ౨౫ వ్లు.

గోలకొండ బుక్ డిపో
౧౯౦౯, త్రూపుబజారు హైద్రాబాదు (దక్కన్)

గ్రాహ్మణ సుదర్శన హోటలు
(Sudershan Hotel)
అఫ్జల్ గంజు హైద్రాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెటులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తి — గౌలిగూడ
2 నా. గౌరీశంకరవర్మ — రెసిడెన్సీబజారు
3 కాళిదాసు బి పురోహిత్ — ,,
4 టీ. యక్షా. బాహాతా / వస్త్రరు మసీదు ఎదుట — గౌలిగూడ
5 భవానీ అందుకో నల్లగొండ

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను
పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును
ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౫ అణాలు

ఎల్ల చోటులందును దొరకును
K. T, DONGRE & Co,
GIRIGAUM, BOMBAY



అమృతాంజనము

తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, పక్షవాతము, జెనుకులు, తీపులు, వాపులును గోలకొండకు వజ్రాయుధము.

అమృతాంజనము డిపో
మద్రాసు బొంబాయి

గోలకొండ పత్రిక
త్రూపు బజారు హైద్రాబాదు దక్కన్.
సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్ధ	౩-౧౨-౦
విడి పత్రిక	౦-౧-౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.